నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | మంగళవారం 28 నవంబర్ 2023 www.ntnews.com

**దటీజ్ తెలంగాణ**

అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, పల్లెల్లో పరిశుభ్రత, రాష్ట్రంలో హరితహారం, అడవుల పెంపు, సంరక్షణ. వర్షాకాలం వరదనీటి నియంత్రణ, బైపాస్, అండర్‌పాస్ బ్రిడ్జిలు, పార్కుల సుందరీకరణ.

**సంక్షేమం**



ఖర్చుతో కూడిన డయాలసిస్ సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకొస్తూ.. పేదలకు తెలంగాణ సర్కారు ఆరోగ్య భద్రతను కల్పిస్తున్నది. ఏటా కిడ్నీ రోగుల కోసం రూ.200 కోట్లు ఖర్చు చేస్తుండగా, అందులో డయాలసిస్ కోసం ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చుచేస్తున్నది.

**ఉచిత డయాలసిస్**

ప్రారంభం **2014**

## దళితుల సంక్షేమంలో భేష్..

దళితులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నది. ప్రభుత్వ పథకాలను అందించడంతో పాటు సబ్సిడీ రుణాలు, దళితబంధు స్కీం కింద ఆర్థిక సాయం, ఎస్సీ గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్నది.


| తెలంగాణకు ముందు | తెలంగాణ ఏర్పాటు తరువాత |
|---|---|
| ఎస్సీ గురుకులాలు 91 | ప్రస్తుతం ఎస్సీ గురుకులాల సంఖ్య 268 (30 డిగ్రీ కాలేజీలు) |
| భూ పంపిణీ 2,950 ఎకరాలు | భూ పంపిణీ 17,097 ఎకరాలు |
| లబ్ధిదారులు 3,117 మంది | లబ్ధిదారులు 6,998 మంది |
| వెచ్చించిన నిధులు రూ.16.17 కోట్లు | వెచ్చించిన నిధులు రూ.769.16 కోట్లు |
| సబ్సిడీ రుణాలు రూ.288.59 కోట్లు | సబ్సిడీ రుణాలు రూ.2029.78 కోట్లు |
| వృత్తినైపుణ్య శిక్షణకు వెచ్చించిన నిధులు 7.60 కోట్లు | వృత్తి నైపుణ్య శిక్షణకు వెచ్చించిన నిధులు రూ.19.83 కోట్లు |
| లబ్ధిదారులు 6,992 మంది | లబ్ధిదారులు 21,653 మంది |
| విద్యుత్ సబ్సిడీ 50 యూనిట్ల వరకే | విద్యుత్ రాయితీ 100 యూనిట్లకు పెంపు |
| కార్పొరేషన్, ఇతర కాంట్రాక్టు పనుల్లో ప్రత్యేక రిజర్వేషన్లు లేవు | కార్పొరేషన్, ఇతర కాంట్రాక్టు పనుల్లో ప్రత్యేక రిజర్వేషన్లు. |
| బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ అమలు చేయలేదు. | ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం, |
| | లబ్ధిదారులు 38,323 మంది |
| | వెచ్చించిన నిధులు రూ. 3832.30 కోట్లు |
| | బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వం అమలు చేస్తున్నది. |



## డబుల్ ఆనందం..

అద్దె చెల్లించి రాజభవనంలో ఉన్నా దొరకని ఆనందం, ఆత్మ తృప్తి.. సొంతంగానైనా ఒక పూరి గుడిసెలో ఉంటే దొరుకుతుంది. లక్షలాది మంది పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నారు సీఎం కేసీఆర్. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని అడిక్‌మెట్, ఓల్డ్ మారేడ్‌పల్లి, ఖైరతాబాద్, సైదాబాద్, బన్సీలాల్‌పేట తదితర ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలతో ఇండ్లను నిర్మించి అర్హులకు ఉచితంగా అందజేస్తున్నారు.

# జమీన్.. ఆస్మాన్ ఫరక్ వచ్చింది



వారాల ఆనంద్

### బీఆర్‌ఎస్ హయాంలో కరీంనగర్ రూపురేఖలు మారిపోయాయి

### కవి, సినిమా విమర్శకుడు వారాల ఆనంద్

**పదేండ్ల తెలంగాణ ప్రగతిపై మీరేమంటారు?**

*పదేండ్లలో పట్టణీకరణ వేగం పుంజుకున్నది. వ్యాపారాలూ అదే స్థాయిలో పెరిగాయి. ఇది తెలంగాణ సమాజంలో వచ్చిన అతిపెద్ద మార్పు. యాభై ఏండ్ల పాటు సాగుతూ.. వచ్చిన అభివృద్ధికి ఈ పదేండ్ల అభివృద్ధికి చాలా వ్యత్యాసం ఉన్నది. ఇందుకు ప్రధాన కారణం సాగు నీళ్లు, కరెంటు. రైతుబంధు అందుతున్నది. ఇంకేం కావాలి. ఒకప్పుడు కరెంటు ఎపుడొస్తుందో? ఎప్పుడు పోతుందోనని రైతులు భయపడుతూ ఉండేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి ఎక్కడా లేదు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ఉత్పత్తి పెరిగింది. ఆ ఉత్పత్తి ప్రభావం ఆర్థిక రంగాన్ని ముందుకు నెట్టింది.*

... రాయల నాగవర్ధన్

'రైతులు, నేతన్నల ఆత్మహత్యలు, దొరల అరాచకాలు, అన్నల పోరాటాలు, బాంబు దాడులు, హత్యలు, ఎన్‌కౌంటర్లతో నిత్యం వార్తల్లో నిలిచే కరీంనగర్ ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నది. పల్లెల్లో కాళేశ్వరం నీళ్లు, పట్టణాల్లో ప్రగతి కండ్లకు కనిపిస్తున్నాయి. వలస పోయిన వాళ్లు తిరిగొచ్చిన వేళ ఊళ్లన్నీ నిండుగా ఉన్నాయి.' అని కరీంనగర్ కవి, సినిమా విమర్శకుడు వారాల ఆనంద్ అంటున్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ముద్ర కనిపిస్తున్నదని.. కరీంనగర్ గుర్తు పట్టలేనంతగా మారిపోయిందని చెబుతున్న ఆయన్ను 'నమస్తే' పలకరించింది.

**తెలంగాణ ఉద్యమకాలంలో మీరు చూసిన మార్పు?**

తెలంగాణ భావన పెరిగిన తర్వాత కరీంనగర్ పట్టణంలో చాలా మార్పు వచ్చింది. అంతకు ముందు ఇక్కడ దొరల అరాచకాల గురించే చర్చ జరిగేది. ఉద్యమ కాలంలో నీళ్లు, నిధులు, నియామకాలే కాదు తెలంగాణ భాష, యాస, సంస్కృతి, తెలంగాణ సినిమా గురించి మాట్లాడటం మొదలైంది. ఈ అంశాలపై ఎస్ఆర్ఆర్ కాలేజీ కేంద్రంగా డిబేట్ జరిగేది.

**సొంత రాష్ట్రం వచ్చినంక మీ ఊరెట్ల మారింది?**

గడియారం సెంటర్ కరీంనగర్‌కు గుండెకాయ. నా బాల్యమంతా ఆ గడియారం సెంటర్ చుట్టూ తిరిగింది. గడియారం చౌరస్తా, కమాన్ దగ్గర ఒకప్పుడు పేరు పెట్టి పిలిస్తే పలికేవాళ్లం. ఇప్పుడు జనాభా, పట్టణీకరణ పెరిగింది. ముప్పై ఏండ్ల నాటి కరీంనగర్‌కు నేటి కరీంనగర్‌కు జమీన్ ఆస్మాన్ ఫరక్ స్పష్టంగా కనిపిస్తున్నది. బజారుకు పోతే దారి అడగాల్సి పరిస్థితి ఉన్నది. ఒకప్పుడు రోడ్లకు రెండు పక్కలా కంపుకొట్టే డ్రైనేజీ ఉండేది. ఇప్పుడలాంటి పరిస్థితి లేదు.

**ప్రజల జీవితాల్లో మార్పు కనిపిస్తున్నదా?**

ఎస్ఆర్ఆర్ కాలేజీలో 2016 వరకు పదహారు ఏండ్లు లెక్చరర్‌గా పని చేశా. అప్పట్లో అర కిలోమీటర్ దూరం నడిస్తేనో, కోర్టు దాక పోతేనే ఛాయ్ దొరికేది. ఇప్పుడు ఎస్ఆర్ఆర్ కాలేజీ పక్కన లెక్కలేనన్ని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, బేకరీలు, ఛాట్‌బండార్‌లు, రకరకాల వ్యాపారాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణమేంటంటే నీళ్ల సౌలత్.. సాగునీరు వచ్చినంక పంటల సాగు, దిగుబడి పెరిగినయ్. ప్రజల ఆదాయం, భూముల ధరలు పెరిగినయ్. పట్టణాల్లో స్థిరపడేవాళ్లు ఎక్కువయ్యారు.

**సిరిసిల్లలో అప్పటికి, ఇప్పటికి ఏం వ్యత్యాసం కనిపిస్తున్నది?**

సిరిసిల్లను ఈ రోజు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. నలభై ఏండ్ల నాటి సిరిసిల్లకు, నేటి సిరిసిల్లకు పోలికే లేదు. రోడ్లు, వసతులు పెరిగాయి. సిరిసిల్లకు బైపాస్ రోడ్ వేశారు. గ్రంథాలయం చాలా అద్భుతంగా ఉన్నది. లైబ్రరీని చూస్తే ఈర్ష్య కలుగుతున్నది. కోకాపేట భూముల్లెక్క ఇక్కడి భూములు అమ్ముడుపోతున్నయ్.

**అప్పటి కల్లోల తెలంగాణలోని పల్లెలు ఇప్పుడెట్లున్నయ్?**

తెలంగాణ ఉద్యమ కాలంలో, ఎనభై, తొంభైలలో పల్లెల్లో చాలా దయనీయమైన పరిస్థితులు ఉండేవి. గ్రామాల్లో అరాచకం రాజ్యమేలేది. దానికి వ్యతిరేకంగా పోరాటాలు నడిచేవి. ఈ రెండింటి మధ్య హత్యలు, ఎన్‌కౌంటర్‌లు, బాంబు పేలుళ్లు జరిగేవి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం. ఇప్పుడు అటువంటి పరిస్థితులు ఎక్కడా లేవు.

**నేతన్నల చావును చూసిన 'ఉరిసిల్ల' ఇప్పుడెట్లుంది?**

సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యల గురించి డాక్యుమెంటరీలు చేసేందుకు ఫిల్మ్ మేకర్ కేఎన్‌టీ శాస్త్రి మా జిల్లాకు వచ్చారు. చేనేత కార్మికులతో మాట్లాడేందుకు ఆయనకు నేనే సహకరించా. 'డెత్ లూమ్స్' పేరుతో ఆ డాక్యుమెంటరీ దూరదర్శన్‌లో ప్రసారమైంది. అప్పటికీ ఇప్పటికీ చేనేతల జీవితాల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. నేత పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొచ్చింది. కొత్త టెక్నాలజీ వచ్చింది. టెక్స్‌టైల్, అపారెల్ పార్కు వచ్చింది. సౌకర్యాలు మెరుగయ్యాయి. దుబాయ్, సోలాపూర్, భీవండి, బొంబాయి పోయినవాళ్లు తిరిగొచ్చారు.

**నేటి రాజకీయాలపై తెలంగాణ ఉద్యమ ప్రభావం ఉందా?**


1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం విఫలమైంది. దీంతో ఆ ఉద్యమంలో పాల్గొన్న యువత నక్సలిజం వైపు మళ్లింది. రెండో దశ ఉద్యమంలో అందరి పోరాటం ఫలితంగా తెలంగాణ వచ్చింది. నిన్న ఉద్యమాన్ని బలపరిచిన వాళ్లు నేడు పవర్ పాలిటిక్స్‌లో ఉన్నారు. అందువల్ల నీళ్లు, నిధులు, కరెంట్‌పై మనకు అధికారం వచ్చింది.

ఫొటో: గడసంతల శ్రీనివాస్

**సోషల్ యాంగిల్**




పాత 'కాలం' తెత్తరట
కౌలు సిచ్చు వెద్తరట
గిట్లయితే ఎజమాని అక్కుకు ఎసరేనట
సాగు తగ్గడే నిజమట
రైతులకు నష్టమట
కౌలుదారులకు కష్టమట
ఇదే కాంగిరేసుకు ఇష్టమట..
ఇగ ఎందుకు.. ఇంకెందుకట వీళ్లు.



యాస మనది..
50 ఏండ్ల గోస మనది..
ఎన్నవడ్డ బత్కులు మనయ్..
అయినా నడక నేర్చినం..
దరి అందుకున్నం..
దారులేసుకుంటున్నం..
ఇట్లనే కొనసాగుదాం
ఇగురంగ ముందుకువోదాం.

-సురేందర్ బండారు

### డెవలపర్లను ఆకర్షిస్తున్న హైదరాబాద్



నిర్మాణ రంగంలో హైదరాబాద్ దేశవ్యాప్తంగా డెవలపర్లను ఆకర్షిస్తున్నది. గత పదేండ్లలో అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందింది. ప్రపంచస్థాయి కంపెనీలు తమ బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. అంతర్జాతీయ నగరాలుగా గుర్తింపు సాధించాలంటే.. అదే స్థాయిలో మౌలికవసతులు కల్పించాలి. అధికారంలోకి వచ్చిన ప్రారంభంలోనే ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టి దశలవారీగా అన్ని సౌకర్యాలను సమకూర్చింది. పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్ నగరం మారింది. స్వరాష్ట్రం సిద్ధించకుంటే ఇంతటి అభివృద్ధిని సాధించే అవకాశం ఉండేదికాదు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడాలి, అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించాలి. ఇదే ప్రజల అభిమతం కావాలి.

– మామిడి మోహన్‌రెడ్డి, తూంకుంట

# రెవెన్యూ డివిజన్‌తో కల సాకారం

### రూ.100 కోట్లతో మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు

### ప్రచారంలో దూసుకుపోతున్న జైపాల్ యాదవ్

**నియోజక స్కోప్: కల్వకుర్తి**

*కల్వకుర్తి నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఈ నియోజకవర్గానికి 17 సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 9, టీడీపీ 2, ఇండిపెండెంట్లు 3, జనతా పార్టీ 2, బీఆర్‌ఎస్ ఒకసారి విజయం సాధించాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని సాధించగా, 2018 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ గెలిచారు.*

... కాయితి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి: అత్యాధునిక వసతులతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయం



**పాలనా సౌలభ్యం కోసం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు**

నియోజకవర్గంలో పాలనా సౌలభ్యం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పలు విప్లవాత్మకమైన మార్పులను తీసుకవచ్చింది. కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీలుగా మారాయి. 2014కు ముందు నియోజకవర్గంలో 5 మండలాలు (కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల) ఉండేవి. ఈ మండలాల ప్రజలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మహబూబ్‌నగర్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు కల్వకుర్తి, వెల్దండ, వంగూర్, చారకొండ, ఊర్కొండ మండలాలతో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటయ్యింది. తలకొండపల్లి, ఆమనగల్లు మండలాల్లోని కొన్ని గ్రామాలతో కొత్తగా కడ్తాల మండలం ఏర్పడింది. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాలను రంగారెడ్డి జిల్లాలో కలిపింది.



కల్వకుర్తి: తిమ్మరాశిపల్లి వద్ద నిండుగా పారుతున్న ఎంజీకేఎల్ఐ-29వ ప్యాకేజీ కాల్వ

**ఊహించని అభివృద్ధి..**

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ నాలుగున్నరేండ్లలో నియోజకవర్గంలో గణనీయమైన అభివృద్ధి పనులను చేపట్టారు. కల్వకుర్తిలో 100 పడకలు, ఆమనగల్లులో 50 పడకల దవాఖాన నిర్మాణానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. కల్వకుర్తి కమ్యూనిటీ దవాఖానలో డయాలసిస్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు.

**దుందుభి వాగుపై రూ.45 కోట్ల అంచనాతో హైలెవల్ బ్రిడ్జి**

కల్వకుర్తి మండలం.. రఘుపతిపేట వద్ద దుందుభి వాగుపై రూ.45 కోట్ల అంచనాతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కొత్త గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను నిర్మించారు. కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీల్లో దాదాపు రూ.100 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, ఉద్యానవనాలను ఏర్పాటు చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో 240 మంది పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేశారు. వీధి వ్యాపారుల కోసం షెడ్లు నిర్మించారు. బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేయించారు.

**పల్లెల్లో ప్రగతి జోరు..**

ఎస్సీ, ఎస్టీ నిధులు మంజూరు చేయించి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టారు. రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పంట కల్లాలను ఏర్పాటు చేశారు. కడ్తాల మండల కేంద్రంలో అత్యాధునికమైన పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలకు సొంత భవనాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయించారు. చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తాజా ఎన్నికల్లో మరోసారి పోటీ చేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

# మోడల్ వైకుంఠధామం

### రాష్ట్రంలోనే వరంగల్‌లో రెండున్నర ఎకరాల్లో నిర్మాణం

### రూ.3 కోట్లతో ఆధునిక వసతులు

చారిత్రక వరంగల్ నగరం సరికొత్తగా మారుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న అభివృద్ధి పనులతో అన్ని వసతులను సమకూర్చుకుంటున్నది. రోజూ తాగునీటి సరఫరా, మెరుగైన రవాణా కోసం రోడ్ల విస్తరణ, మురుగునీటి పారుదల వ్యవస్థ, సమీకృత మార్కెట్లు, ఆహ్లాదం పంచే పార్కులతోపాటు వైకుంఠధామాలను నిర్మిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 57వ డివిజన్‌లో రాష్ట్రంలోనే మోడల్ వైకుంఠధామం నిర్మించింది. నగరాల్లోని కిరాయి ఉండే వారి ఇండ్లల్లో ఎవరైనా కాలం చేస్తే ఇంటి యజమానుల నుంచి అవమానాలు ఎదురయ్యేవి. ఇక ఆ బాధలు తప్పాయి. ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా గదులను నిర్మించారు.

**అస్థికలు భద్రపరిచేందుకు లాకర్లు..**

మృతదేహాల ఖననం కోసం నాలుగు బర్నింగ్ ప్లాట్‌ఫాంలను నిర్మించారు. దహన సంస్కారాలకు వచ్చేవారు అక్కడ నిల్చునేందుకు వీలుగా బర్నింగ్ ప్లాట్‌ఫాంకు ఎదురుగా పచ్చికను ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా గదులు ఉన్నాయి. కర్మకాండలు చేసుకునేలా పెద్ద హాలు, రెండు గదుల భవనాన్ని నిర్మించారు. అస్థికలు భద్రపరిచేందుకు లాకర్లు, నిర్వహణ కోసం ఆఫీసు ఉన్నది. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో విశాలంగా దీన్ని నిర్మించారు. రూ.3 కోట్లతో అన్ని వసతులు కల్పించారు.

**జీవనతత్వం బోధపడేలా..**

ఆధ్యాత్మిక చింతన కలిగేలా, పుట్టుక, చావుతో పాటు వీటి మధ్య ఉండే జీవన తత్వాన్ని తెలిపేలా ఇక్కడ గోడలపై బొమ్మలు వేశారు. బర్నింగ్ ప్లాట్‌ఫారం వద్దకు వెళ్లే దారిలోని గోడలపై సత్యహరిశ్చంద్రుడు, కురుక్షేత్రంలోని ఘట్టాలను వివరించేలా బొమ్మలు ఉన్నాయి. ఉపదేశాలను రాయించారు. మొక్కలతో ఈ ప్రదేశం ఆహ్లాదంగా ఉన్నది. ఎక్కువగా ఆక్సిజన్ ఉత్పత్తి చేసే మొక్కలను పెంచారు. ఆరు అడుగుల ఎత్తయిన శివుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా ఉన్నది.

... గోపాల్ పిన్నింటి



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57వ డివిజన్‌లో నిర్మించిన మోడల్ వైకుంఠధామం